# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL12273

అనునిత్యం ప్రజల పక్షం

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

**9493669669, 9391230209**



వరంగల్ సంపుటి : 2 సంచిక : 296 శనివారం 19- 04 - 2025 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in



## ఎంఎంటీఎస్ ట్రైన్‌లో ఓ యువతిపై అత్యాచారయత్నం

# బిగ్ ట్విస్ట్.!



**తెలంగాణ ముచ్చట్లు :** మార్చి 22 న హైదరాబాద్‌లో ఎంఎంటీఎస్ ట్రైన్‌లో ఓ యువతిపై అత్యాచారయత్నం జరిగింది. దాని నుంచి తప్పించుకునే క్రమంలో ఆ యువతి రైల్లో నుంచి దూకేసింది. ప్రాణాలతో పోరాడుతూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఈ ఘటనపై రాజకీయ నేతలు సైతం స్పందించారు. అసలు భద్రత ఏదని ప్రశ్నించారు. కేంద్రమంత్రులూ దిగివచ్చారు. పరామర్శించారు. నీకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. ఇంతకీ ఆ కేసు ఏమైంది. నిందితుడు దొరికాడా. ఈ ఘటనపై అదిరిపోయే అప్‌డేట్ మీకోసం.. ఎంఎంటీఎస్ రైలు.. ఫోను రిపేరు కోసం మెదక్ నుంచి సికింద్రాబాద్‌కు వచ్చి.. ఫోన్ రిపేరు చేయించుకొని ఎంఎంటీఎస్ రైల్లో తిరిగి వెళ్తోంది. ఈ క్రమంలో తనతోపాటు ఆబోగిలో ఉన్న మరో ఇద్దరు మహిళలు ఇతర 2లో

# జపాన్‌లో తెలంగాణ సర్కార్ మరో ఒప్పందం



**తెలంగాణ ముచ్చట్లు :** భారత్-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ అధికారిక బృందం భారీ ప్రెజెంటేషన్ ఇచ్చింది. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో నిర్వహించిన భారత్-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని అధికారిక బృందం హాజరైంది. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా పారిశ్రామిక, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను ఈ వేదికపై సమగ్రంగా వివరించారు. జపాన్ కంపెనీలు పరిశీలించాల్సిన రంగాలపై స్పష్టమైన దృష్టి పెట్టారు.

ఈ రోడ్‌షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ దేశంలోనే కొత్త రాష్ట్రం. కానీ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అంటారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది," అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టోక్యో నగరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా చూసినట్టు వివరించారు. "ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను," అని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన పాలన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ అనుకూలంగా ఉందని చెప్పారు. "భారత్-జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మించాలి'' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ మాట్లాడుతూ భారత్-జపాన్ మధ్య ఆర్థిక సంబంధాలు గతంలో ఎన్నడూ లేని విధంగా 2లో

# కేబినెట్ పునర్వ్యవస్థీకరణ?



**తెలంగాణ ముచ్చట్లు :** ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

వీటికి తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా గత బుధవారం(ఏప్రిల్ 16) కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నరంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

గత మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ 2లో

# హైదరాబాద్‌లో భారీ వర్షం!



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉదయం నుంచి ఎండ వేడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగరవాసులను వరుణుడు చల్లబర్చాడు. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మసబ్ ట్యాంక్, మెహిదీపట్నం, అమీర్?పేట్, యూసఫ్?గూడ, క్రిష్ణానగర్, పంజాగుట్ట, బేగంపేట్, ఎర్రగడ్డ, కూకట్?పల్లి, సికింద్రాబాద్, జీడిమెట్ల, పరిసర ప్రాంతాల్లో వాన హోరెత్తిస్తుంది. పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. మణికొండ, నార్సింగ్, బండ్లగూడ, నానక్‌రామ్ గూడ, కోకాపేట్‌లో వర్షం దంచి కొట్టింది. భారీ వర్షంతో పాటు ఈదురుగాలులు వీయడంతో అమాంతంగా ఉన్న రేకుల షెడ్లు, చెట్లు, కరెంట్ పోల్స్ విరిగి పడుతున్నాయి. భారీ వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. సాయంత్రం ఆఫీస్‌లు వదిలే సమయం కావడంతో రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.మరో పక్క నగరంలో భారీ వర్షాల పట్ల జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. వర్షాల కారణంగా విరిగి పడే, చెట్లు, కరెంట్ పోల్స్‌ను పునరుద్ధరిస్తున్నారు. రోడ్లపై భారీగా నీళ్లు చేరే ప్రాంతాల్లో నీటిని తొలగిస్తున్నారు.

# ఎంఐఎంకు ఆ పార్టీలు


## జీ హుజూరంటున్నాయి: కిషన్ రెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్, ఏప్రిల్ 18: కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు.

# క్రికెట్ బెట్టింగ్‌కు మరో ప్రాణం బలి.

**తెలంగాణ ముచ్చట్లు :** క్రికెట్ బెట్టింగ్‌కు హైదరాబాద్‌లో మరొక విద్యార్థి బలయ్యాడు. జేఎన్‌టీయూ హెచ్‌కి చెందిన మొదటి సంవత్సరం ఎంటెక్ విద్యార్థి పవన్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోయిన అనంతరం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం 7 గంటలకు అతను నివసిస్తున్న అటాపూర్ ప్రాంతంలోని అద్దె ఇంట్లో చోటుచేసుకుంది. పవన్ అనే బాధితుడు తన ఇద్దరు స్నేహితులతో కలిసి అటాపూర్‌లోని ఒక అద్దె అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో గత సంవత్సరంగా పాల్గొంటూ ఉన్న పవన్, ఇటీవల తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదుర్కొన్నాడు. ఈ నష్టాలతో తట్టుకోలేకపోయిన పవన్, చివరకు తీవ్ర నిర్ణయం తీసుకున్నాడు. ఈ ఘటన తరువాత పవన్ మేనమామ పెద్ద నర్సింహులు, అతని మృతదేహం కనిపించగానే పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం నాడు నర్సింహులకు అతని మేనల్లుడు శ్రీకాంత్ నుండి ఫోన్ వచ్చిందని, పవన్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలియజేశాడని తెలిపారు. తన ఫిర్యాదులో నర్సింహులు చెప్పిన దాని ప్రకారం, పవన్ తనకు డబ్బుల నష్టం జరిగింది అంటూ చెప్పి, తన బ్యాంక్ ఖాతాలోకి ?98,200 జమ చేయమని కోరాడు. నర్సింహులు ఆ మొత్తాన్ని అతని అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. కానీ అప్పటికే పవన్ భారీగా అప్పుల్లో ఉన్నాడు.పవన్ తన మొబైల్ ఫోన్, విలాసవంతమైన బైక్ మరియు తన కుటుంబ వ్యవసాయ ఆదాయం నుండి వచ్చిన నిధులను కూడా అప్పుల తీర్చడానికి వినియోగించాడు. అయినప్పటికీ నష్టాలు మిగిలి పోయిన నేపథ్యంలో అతను మనస్తాపానికి లోనై ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పవన్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
శనివారం 19-04- 2024


# ఎంఎంటీఎస్ ట్రైన్‌లో ఓ యువతిపై అత్యాచారయత్నం బిగ్ ట్విస్ట్.!

స్టేషన్లలో దిగిపోగా.. ఒంటరిగా ఉన్న ఈ యువతి దగ్గరకు వచ్చిన ఓ యువకుడు తనపై అత్యాచారానికి ప్రయత్నిస్తే తప్పించుకునే క్రమంలో రైల్లోనుంచి దూకేసింది. ఈ క్రమంలో గాయాలపాలైన యువతిని స్థానికులు గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ఇది ఆ యువతి అల్లిన కథ. ఇదే నిజమనుకొని ఏకంగా 250 సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు పోలీసులు.. 100 మంది అనుమానితులను విచారించారు.. ఎక్కడా ఎలాంటి ఆధారం దొరకలేదు. దాంతో అయోమయంలో మడ్డ పోలీసులకు ఎక్కడో అనుమానం వచ్చింది. ఆ యువతిని కాస్త గట్టిగా విచారించే సరికి .. ఇన్‌స్టా రీల్స్ చేస్తూ జారిపడ్డానని అసలు కథ చెప్పింది. దెబ్బకు షాకయ్యారు పోలీసులు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కేబినెట్ పునర్వ్యవస్థీకరణ?

వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# జపాన్‌లో తెలంగాణ సర్కార్ మరో ఒప్పందం

బలపడుతున్నాయని అన్నారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ, "తెలంగాణతో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలన్నదే మా అభిలాష," అని పేర్కొన్నారు. ఈ వేదికపై రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రధాన ప్రాజెక్టులపై ప్రచార వీడియోలను ప్రదర్శించింది. దేశంలోనే తొలి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీగా హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, అలాగే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన విజన్‌ను ఈ ప్రదర్శన ద్వారా ప్రపంచానికి పరిచయం చేసింది. రోడ్‌షో అనంతరం తెలంగాణ బృందం జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా ముఖాముఖి భేటీలు నిర్వహించింది. ఎలక్ట్రానిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్‌టైల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉందని రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కూసుమంచి మండలం లింగరం తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి జంగాల అశోక్ -అనూషాల వివాహం రఘునాధపాలెం మండలం వి వెంకట పాలెం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకకు లింగరాం తండా గ్రామ తాజా మాజీ సర్పంచ్ భానోత్ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో వడిత్య బాలాజీ, బాలకృష్ణ , శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్, వీరన్న, నాగేశ్వరరావు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహావిష్కరణ మహోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల

- అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణకు మందకృష్ణ మాదిగ
- ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
ఈనెల 23న వనపర్తి జిల్లా పర్యటన గోపన్ పేట మరియు ఆత్మకూరు పట్టణానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలకు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు తెలిపారు. ఈ మేరకు శనివారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు విగ్రహావిష్కరణ మహోత్సవ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 23న వనపర్తి జిల్లా మదనాపురం మండలం గోపన్నపేట గ్రామంలో విగ్రహావిష్కరణ కు ముఖ్యఅతిథిగా విగ్రహావిష్కరణ కర్తగా వృద్ధుల వితంతువుల ఆశాజ్యోతి వికలాంగుల ఆత్మబంధువు మాదిగల మహాత్ముడు , ఎస్సీ వర్గీకరణ సాధకుడు ఆరోగ్యశ్రీ స్ఫూర్తిదాత, సామాజిక ఉద్యమాల పితామహుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటున్నారనీ తెలిపారు. కావున వనపర్తి జిల్లా లోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, దళిత సంఘం నాయకులు, జర్నలిస్టులు, కళాకారులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు, కులసంఘల నాయకులు, మరియు ప్రజా సంఘాలు అందరికీ ఆహ్వానం పలుకుతూ పిలుపునిస్తున్నాము . ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గద్వాల కృష్ణ మాదిగ,ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గంధం నాగరాజు మాదిగ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు ,రాజారాం ప్రకాష్
ప్రజావాగ్గేయకారుడు, గోవింద్ కుల సమానతల నిర్మూలన పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ నిర్వాహకులు చిన్న వెంకటేష్ మాదిగ,శ్రీరాములు,ఆంజనేయులు ,కొండన్న ,గంధం లక్ష్మయ్య ,వి హెచ్ పి ఎస్ నాయకులు శ్రీనివాసులు,వి హెచ్ పి ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## 28 న భూభారతి పోర్టల్ సదస్సు:ఇంచార్జీ తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్!



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**నూతనంగా ప్రారంభించిన భూ భారతి పోర్టల్ పై అవగాహనా సదస్సు ఈ నెల 28 న మధ్యాహ్నం 2 గం నుంచి 5 గం వరకు నిర్వహించబడుతుందనీ మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో గల సాయి సింధు ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసినట్లు వేంసూరు మండల ఇంచార్జీ తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ మీడియాకు తెలిపారు. సదస్సు లో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కల్లూరు ఆర్డీఓ రాజేందర్ గౌడ్ ఇతర అధికారులు పాల్గొంటారు అని తెలిపారు. అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొనాలని కోరారు.

# తప్పుడు ర్యాంకులతో తల్లిదండ్రులను మోసగిస్తున్నారు.

## ఎంఈఓ కి ట్రస్మా వినతి పత్రం .



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**సత్తుపల్లి పట్టణం లో తమవి కార్పొరేట్ స్కూల్స్ అని చెప్పుకునే వారు విజయవాడ, గుడివాడ తదితర ప్రాంతాల్లో 10వ తరగతి చదువుతున్న మెరిట్ విద్యార్థులను తీసుకు వచ్చి పదవ తరగతిపరీక్ష రాయించి ఆ ర్యాంకులు తమ గొప్పగా ప్రచారం చేసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని గురువారం ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సత్తుపల్లి ఎంఈఓ కు ఫిర్యాదు చేశారు.
ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ చైతన్య స్కూల్ పేరిట అడ్మిషన్లు తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో అనేక బ్రాంచీలు కలిగిన కార్పొరేట్ పాఠశాల వారు తమకు ఇతర బ్రాంచీలలో వచ్చిన ర్యాంకులను స్థానిక బ్రాంచ్ పేరిట ముద్రించిన కరపత్రంలో ప్రచురించి అవి తమ గొప్పగా తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసగిస్తున్నారని ఆరోపించారు.పాఠ్య పుస్తకాలు, ఇతర మెటీరియల్ ఎమ్మార్పీ రేట్లు లేకుండా ముద్రించి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా టాలెంట్ టెస్ట్ లు, అడ్మిషన్ టెస్టు నిర్వహిస్తూ, విద్యార్థుల సామర్థ్యానికి మించిన పరీక్షలు పెడుతూ బదనాం చేస్తున్నారు. విద్యార్థులను క్లాసులో వదిలేసి ఉపాధ్యాయులను ఎండ, వాన, రాత్రి అని కనికరం చూపకుండా అడ్మిషన్ల కోసం ఇళ్ల వెంట తిప్పుతున్నారు.అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం ఇస్తామని టీచర్లను వేధిస్తున్నారు. ఈ అంశాలపై విచారించి చర్య తీసుకోవాల్సిందిగా ఎంఈఓ రాజేశ్వరరావుకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ బాధ్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. దీనిపై విచారించి చర్య తీసుకుంటానని ఎంఈఓ రాజేశ్వరరావు హామీ ఇచ్చారు.

# లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరి

**తెలంగాణ ముచ్చట్లు :** దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది. మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

# ఆ రక్త తర్పణం సర్వమానవాళికి నిత్య జీవము

- కరుణాపురం విచారణ గురువు ఫాదర్ సుధాకర్ రెడ్డి
- భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే వేడుకలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న క్రైస్తవ భక్తులు



**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** మండలంలోని కరుణాపురంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. ఫాదర్ సుధాకర్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో సిలువ మార్గ ప్రదర్శన, ప్రత్యేక ప్రార్థనలు గ్రామాన్ని ఆధ్యాత్మిక చైతన్యంలో ముంచెత్తాయి.



ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో సిలువ మార్గ ప్రదర్శన అట్టహాసంగా నిర్వహించబడింది.

యేసు ప్రభుగా గాదె తరుణ్ పాత్రధారణ చేసి, క్రీస్తు త్యాగాన్ని ప్రతిబింబించేట్టుగా తన జీవావేగ నటనతో సాటి ప్రజల మనసులను తాకాడు. అనంతరం హోలీ ల్యాండ్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా ఫాదర్ సుధాకర్ ప్రసంగిస్తూ, "ఈ రోజు ప్రభువు శిలువ వేసిన రోజు మాత్రమే కాదు%ౌ% ప్రతి మనిషి తన అంతర్మనంలోకి వెళ్లి, 'నేను నా జీవితాన్ని ఏ దిశగా నడుపుతున్నాను?' అనే ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన సందర్భం. ప్రేమ, క్షమ, సేవ లేని జీవితం శూన్యం" అని పేర్కొన్నారు.

అలాగే, "యేసు ప్రభువు శిలువను మోసిన మార్గం మనకూ మార్గదర్శనం. మన మాటల్లో ప్రేమ ఉండాలి, మన చేతల్లో సేవ ఉండాలి. ఈ రోజున క్రీస్తు మనల్ని ప్రశ్నిస్తున్నాడు.నీ జీవిత ప్రయాణంలో నీవు ఎంతమాత్రం మానవత్వాన్ని అనుసరిస్తున్నావు?" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, సంఘస్తులు, ఫాదర్లు, సిస్టర్లు,క్రైస్తవ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసు క్రీస్తు త్యాగానికి ప్రతీక "గుడ్ ఫ్రైడే"

- మల్కాపూర్ విచారణ గురువు రామంచ శరత్ కుమార్
- తాటికాయలలో భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే వేడుక
- పెద్ద ఎత్తున పాల్గొన్న క్రైస్తవ భక్తులు
- ఆకట్టుకున్న ఏసు క్రీస్తు సిలువ మార్గ ప్రదర్శన

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** మండలంలోని తాటికాయల గ్రామంలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేష ఆదరణ పొందాయి. ఫాదర్ రామంచ శరత్ కుమార్ నేతృత్వంలో గ్రామ వీధుల్లో సిలువ మార్గ ప్రదర్శన, ప్రత్యేక ప్రార్థనలు నిర్విఘ్నంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎర్ర పవన్ కళ్యాణ్ యేసు ప్రభుగా జీవాంతకంగా నటించి, గోల్గతా మార్గంలో ప్రభువు త్యాగాన్ని హృదయంగా ప్రతిబింబించగా, ఈ ప్రదర్శన ప్రజలను భావోద్వేగానికి లోనచేసింది. అనంతరం ఫాదర్ రామంచ శరత్ కుమార్ చర్చిలో ప్రత్యేక





ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఫాదర్ రామంచ శరత్ కుమార్, "యేసు చేసిన అద్భుతాలకు మించినదిఆయన ప్రేమ. శత్రువులను క్షమించిన గుణం. పాపులను కాదని తిరస్కరించని తత్త్వం. ఇవే నిజమైన ఆధ్యాత్మికతకు మూలస్తంభాలు" అని పేర్కొన్నారు. 'ఈ రోజే మనం లోపాల్లోంచి వెలికి రావాలి. అహంకారాన్ని, అసూయను, ద్వేషాన్ని మన గుండెలో శిలువ వేసి తొలగించాలి. మన జీవితాన్ని ఆత్మీయ మార్గంగా మార్చుకోవాలి. మార్పు మనలో ప్రారంభమైతేనే మన కుటుంబంలోనూ, సమాజంలోనూ శాంతి చేకూరుతుంది" అని పిలుపునిచ్చారు.ప్రభువు త్యాగాన్ని స్మరించుకుంటూ, తన మార్గంలో ముందుకు సాగాలన్న సంకల్పంతో ఆధ్యాత్మిక పునరుద్ధరణకు ఈ రోజు పునాదిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపదేశి పట్ల శ్రీనివాస్,సంఘ పెద్దలు పట్ల రాంచందర్,ఎర్ర యాదగిరి,బొల్లెపాక వెంకటస్వామి,ఎర్ర వెంకటస్వామి,పట్ల మీస రాజయ్య,ఎడ్ల యాదగిరి,జీడీ భద్రయ్య,నల్ల రాములు, తాటికాయల గ్రామానికి చెందిన క్రైస్తవులు, సంఘస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఇంచార్జ్ కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు.

చెరువు మాధారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 160, కొత్త కొత్తూరు గ్రామానికి సంబంధించి 28 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకారం మండలంలోని సదాశివపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుండి రెవెన్యూ సదస్సు నిర్వహించి 46 కు పైగా దరఖాస్తులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాంతీయ భాషల్లోకి పాఠ్య పుస్తకాల ముద్రణ షురూ!

గతంలో ఎంబీబీఎస్ పాఠ్యపుస్తకాలు, మెడికల్ విద్యను ప్రాంతీయ భాషల్లో ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఇంజినీరింగ్ విద్యలోనూ పలు మార్పులు చేసేందుకు కసరత్తు చేస్తుంది. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందించడానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) చర్యలు చేపడుతోంది. స్థానిక భాషల్లో ఇంజనీరింగ్ పాఠ్య పుస్తకాలను అందించడానికి కసరత్తు చేస్తోంది. వివిధ విభాగాల్లో ఇప్పటికే కార్యచరణ ప్రారంభించారు

# ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

- అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత
- చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలవండి
- అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధి ర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు- పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు డిఆర్డిఏ పిడి పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో
ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు.

**చెరువులు - పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి**

మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు,- పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు సీఈ రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఈ ఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో 16వ డివిజన్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ,
మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
శుక్రవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి
నిధులు రూ.100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా
తీర్చిదిద్దాలని, క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. హౌఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం,
ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థ కు ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు, రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని, అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు.
మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు నీరు నిల్వ ఉండకూడదని, నగరం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా
ఉండాలని మంత్రి తెలిపారు.
పనులు నాణ్యతతో పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు వర్షాకాలం వచ్చే లోగానే పూర్తిచేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మంజూరు పనులు పూర్తిచేయాలని, కావాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని, నిధులు తెచ్చే బాధ్యత తనదని మంత్రి తెలిపారు.
కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల
రూపాయలను మంత్రులు మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి
కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, కాలపరిమితితో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
అనంతరం మంత్రి 39వ డివిజన్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం
ఆర్డీఓ నరసింహారావు,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయ కమిటీలతో సమస్యలు పరిష్కరించుకుందాం

- ఐదు గ్రామాలను పూర్తి స్థాయి లో అభివృద్ధి చేస్తాం
- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి, దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని పెద్దమునగాల్ చేడ్, చిన్నమునగాల్ చేడ్, కన్మనూర్, బలీపల్లి మహ్మద్దుసేన్ పల్లి, గ్రామాలను పూర్తి స్థాయి లో అభివృద్ధి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారు.రెండు నియోజకవర్గాల పరిధిలో ఉండి అభివృద్ధికి నోచుకోలేకపోతున్నామంటు..తమ గ్రామాల సమస్యల పరిష్కారం పై ఎమ్మెల్యే లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి వారు హాజరయ్యారు.సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల మధ్యనున్న ఈ గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని ఎలాంటి సమస్య ఉన్న



తమ దృష్టికి తీసుకురావాలని నాయకులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళల అభ్యున్నతికి ఆర్టీసీ బస్సుల కొనుగోళ్లలో భాగస్వామ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, భూభారతి చట్టం, సన్న బియ్యం పంపిణీ లాంటి అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ కార్యక్రమాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చల్ల చల్లని కూల్ న్యూస్.. ఈ ప్రాంతాల్లో వర్షాలే వర్షాలు..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓ వైపు ఎండలు, మరోవైపు వానలతో భిన్న వాతావరణం నెలకొంది.. ఈ క్రమంలో వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన చేసింది.. వచ్చే రెండు రోజులు తెలంగాణతోపాటు.. ఏపీలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతోపాటు ఈదురు గాలులతో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు అంచనా వేశారు. శుక్రవారం తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

శనివారం 19-04- 2024

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU అనునిత్యం ప్రజల పక్షం TELTEL12273 ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# నేడే భూ భారతి చట్టంపై సెమినర్...

- ఖమ్మంలోని డీపీఆర్ సీ భవనం వేదికగా ఏర్పాటు
- ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ వీఆర్వోలు, వీఆర్యేలకు సదవకాశం
- సెమినార్ కు హాజరు కానున్న ప్రముఖులు
- గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న పూర్వ వీఆర్వో, వీఆర్ఏ ల నుండి పదోన్నతులు పొందినవారికి విధులు, బాధ్యతలపై ప్రత్యేక సెమినార్ ఏర్పాటు చేసినట్టు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీపీఓలుగా ఆప్షన్ ఇచ్చి రెవెన్యూ శాఖలోకి విచ్చేయడానికి విల్లింగ్ ఇచ్చిన సోదర, సోదరీమణులకు నేడు(19 -4- 2025) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఖమ్మంలోని డీపీఆర్ సీ భవనం లో... (బైపాస్ రోడ్డు లోని కొత్త బస్టాండ్ వెనకాల ) (1)జీపీఓల విధులు, బాధ్యతలపై (జీఓఎంఎస్ నెంబర్ 129, తేదీ: 29 -3 - 2025 ఉదహరించిన ), (2) భూ భారతి 2025, నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై, (3) మానవ విలువలు- సంబంధాలు, (4) ఉద్యోగుల సర్వీస్ రూల్స్- హక్కులు, (5) మానవ పరిణామ క్రమం, (6) వృత్తి (ఉద్యోగం)- మన జీవితాన్ని సమన్వయం చేసుకోవడం ఎలా ? అనే అంశాలపై అనుభవజ్ఞులైన వారిచే అవగాహన కల్పించడం జరుగుతున్నది. కావున ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విఆర్ఓ మరియు వీఆర్ఏ నుండి పదోన్నతుల పొందిన సోదర సోదరీమణులు... రేపు ఉదయం 10 గంటలకే విచ్చేసి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఈ విలువైన ప్రోగ్రామ్ ను వినియోగించుకోవాలని గరికె ఉపేంద్ర రావు తెలిపారు.

# ఏ ఐ టి యు సి 4వ మహాసభల గోడపత్రి విడుదల...

- బిఓసి రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయండి
- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ. దత్తు నాయక్ పిలుపు



**తెలంగాణ ముచ్చట్లు :**తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి 4వ మహాసభలు ఏప్రిల్ 21 ,22 నా శంషాబాద్ రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్య కే రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి జి. కోటేష్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో లేబర్ అడ్డా దగ్గర మహాసభలకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి . దత్తు నాయక్ హాజరై వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో నిర్మాణరంగం చాలా కీలకమైనది ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారు నిర్మాణా రంగంలో పనిచేయు కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ నాయకత్వన నిర్వహించిన పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యుడిఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు 2014లో కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్పులు చేస్తూ దేశంలో వివిధ కార్మిక సంక్షేమ కొరకు ఏర్పాటు చేసిన బోర్డులను కూడా ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని దీనివలన నిర్మాణ కార్మికుల కొరకు దేశవ్యాప్తంగా ఉన్న రూ 36 వేల కోట్లను ఇతర కార్మికుల సంక్షేమానికి మళ్ళించేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగిస్తూ స్వతంత్రంగా పనిచేసే విధంగా చూడాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుంది అన్నారు ఈ నెల 21వ తారీఖున ఉదయం 10 గంటలకు ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ గోడపత్రిక ఆవి ష్కరణలో శ్రీశైలం, మోహన్, శంకర్, శివ, బన్సీలాల్, దివాకర్, చంద్రయ్య తదితరు కార్మికులు పాల్గొన్నారు

# జీసస్ యేసుక్రీస్తు బోధనలుశాంతి సందేశాలు

## గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువను మోయుచున్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జీసస్ ఏసుక్రీస్తు మానవాళి కోసం చేసిన త్యాగం ఈరోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందని , క్రీస్తు జీవితకాలంలో చేసిన ప్రేమ దయ క్షమాభిక్ష లాంటి బోధనలు ప్రపంచంలో సూర్య చంద్రులు ఉన్నంతవరకు శాంతి సందేశాలుగా నిలిచిపోతాయని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ మత విశ్వాసపరులు గ్రామంలో సిలువను మోస్తూ క్రీస్తు ప్రార్థనల తో భారీగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ క్రైస్తవులతోపాటు తాను సైతం సిలువను మోసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవాళి చేసిన పాపాలకు తాను సిలువ వేయబడ్డాడని, జీసస్ శత్రువుల పట్ల కరుణ, అనాథల కొరకు దయ ప్రేమ, ప్రజల పట్ల త్యాగం లాంటివి మనమందరం స్ఫూర్తిదాయకంగా, ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. లోకంలో అధర్మం పెరిగినప్పుడు కొన్ని కాలాల్లో కొంతమంది మహా పురుషులు జన్మిస్తారని, 2000 సంవత్సరాల క్రితం జీసస్ అవతరించి ఆనాడు జరిగే రాజుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి, వివిధ ప్రాంతాల్లో తిరిగి కుష్టు మూగ గుడ్డి వారిని తన మహిమలతో, తన బోధనలతో బాగు చేయడం జరిగిందని, దీనిని జీర్ణించుకోలేని నాటి రాజులు తనపై రాజద్రోహ నేరం మోపి సిలువ వేయడం జరిగిందని, శిలువపై రక్త మోదుతున్నప్పటికీ క్షమ దయ తో తనను శిక్షించే వారిని సైతం క్షమించమని యెహోవాను ప్రార్థించారని బైబిల్ చెపుతుందని తెలిపారు. 40 రోజులుపాటు దీక్షతో ఉన్నవారిని, ఈరోజు ఉపవాసం ఉండి ఈ కార్యక్రమం చేయుచున్న వారందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల వెంకన్న మోదుగు ఆనందరావు, ఆదూ రి వీరమ్మ, పలిమల ఆరోగ్యం, మరియు క్రైస్తవ మత విశ్వాస పరులు, పరిజన స్త్రీలు పురుషులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం.

- పీర్జాదిగూడలో “చలో వరంగల్” వాల్ పోస్టర్ ఆవిష్కరణ..
- పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి
- మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి.



**తెలంగాణ ముచ్చట్లు :** :తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్లు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...16 నెలల నుంచి కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది.. కాంగ్రెస్ వచ్చింది నీళ్లు బంద్ అయినాయి...కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది..కాంగ్రెస్ వచ్చింది రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయిందదాంటూ ఏద్దెవా చేశారు.

కేసిఆర్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని ప్రజలు కాంగ్రెస్, మాయమాటలను నమ్మి మోసపోయామని ఇప్పుడు మళ్ళీ కెసిఆర్, కేటీఆరే కావాలంటున్నారని, ఈనెల 27న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుల లేతాకుల రఘుపతి రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,ప్రభు,ఆంజనేయులు,బాలరాజు, వెంకట్,యాసారం మహేష్,జోగిరెడ్డి,శంకర్, రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి సేవ ట్రస్ట్ ద్వారా చలివేంద్రం మరియు మజ్జిగ కేంద్రం ప్రారంభం




**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ లో మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా చలివేంద్రం మరియు మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి . అనంతరం ఘట్కేసర్ మున్సిపాలిటీ, పోచారం మున్సిపాలిటీల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాల రజోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించిన మల్లారెడ్డి. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు రుణ పడి ఉంటానని, వారి రుణం ఎప్పటికీ తీర్చలేనని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు 16 నెలలు పూర్తికావస్తున్న వారిచ్చినా ఐదు గ్యారెంటీలు 420 హామీలను నెరవేర్చక ప్రజలకు చాలా ఇబ్బందులు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది. కాంగ్రెస్ వచ్చింది రైతుబంధు మాయమైంది. కాంగ్రెస్ వచ్చింది సరైన ఎరువులు లేవు కాంగ్రెస్ వచ్చింది పెన్షన్లు లేవు కాంగ్రెస్ వచ్చింది నీళ్లు లేవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ శ్రీ చామకూర భద్రారెడ్డి , ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, ఘట్కేసర్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్, పోచారం మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, ఘట్కేసర్ రైతు సహకార సంఘం డైరెక్టర్లు, మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్, మాజీ సహకార బ్యాంక్ చైర్మన్లు. మాజీ కోఆప్షన్ సభ్యులు. డైరెక్టర్లు. మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ వార్డ్ సభ్యులు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉద్యమకారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పణిగిరి బౌద్ధక్షేత్రంలో ఉన్న శిల్ప సంపదను యునెస్కో గుర్తించాలి

## బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షులు పులిగిల్ల వీరమల్లు యాదవ్



**తెలంగాణ ముచ్చట్లు :** ప్రపంచ వారసత్వ సంపద దినోత్సవం (వరల్డ్ హెరిటేజ్ డే) ఏప్రిల్ 18ని పురస్కరించుకొని ప్రపంచ బౌద్ధ క్షేత్రం ఫణిగిరిలో ఉన్నటువంటి శిల్ప సంపదని వారసత్వ సంపదగా గుర్తించాలని బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షులు పులిగిల్ల వీరమల్లు యాదవ్ యునెస్కో ఉన్నత వర్గాలకు విజ్ఞప్తి చేశారు. వరల్డ్ హెరిటేజ్ డే సందర్భంగా శుక్రవారం దక్కన్ హెరిటేజ్ అకాడమీ ఆధ్వర్యంలో చార్మినార్ లోనిర్వహించినటువంటి సమావేశంలో పాల్గొని




చౌహముల్ల ప్యాలెస్ తో పాటు మిగతా వారసత్వ ప్రదేశాల్లో ఆర్కియాలజీ,హెరిటేజ్ డిపార్ట్మెంట్, విద్యార్థులతో కలిసి హెరిటేజ్ వాక్ లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే తరాలకి దిక్సూచిగా ఈ కట్టడాల రక్షణ , సంరక్షణ మన అందరిపై ఉందని అన్నారు.ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే హెరిటేజ్ ఆధ్యాత్మిక టూర్ లకు ప్రపంచ సుందరి మనులను ప్రభుత్వం ఆహ్వానించడం తెలంగాణ సంస్కృతి, సాధికారతకు, ఉపాధికి నిదర్శనం అని అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని చారిత్రాత్మకంగా ఉన్న వాటిని ఎంపిక చేస్తున్న తరుణంలో పణిగిరి బౌద్ధ శిల్ప సంపదను ఆదిశగా గుర్తించాలని కోరారు.ఫణిగిరిలో ఉన్నటువంటి బౌద్ధ క్షేత్రంలో బౌద్ధ వారసత్వ సంపద,బుద్ధుని స్మారక కట్టడాల శిల్ప సంపదలు,ఒకటో శతాబ్దానికి చెందిన బౌద్ధ చారిత్రక అన్నవాళ్లు బయల్పడడంతో ఇక్కడ ప్రాంతాన్ని గౌతమ బుద్ధుడు పర్యటించిన ప్రాంతంగా గుర్తించారని ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని టూరిజం సర్క్యూట్ లో చేర్చడంతో ప్రపంచ పటంలో ఫణిగిరి టూరిజం చాలా అభివృద్ధి చెందబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రామప్ప దేవాలయాన్ని వారసత్వ సంపదగా గుర్తించిన తరహాలోనే ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో ఎన్నెన్నో చిహ్నాలు,స్థలాలు సాంస్కృతిక వారసత్వం చారిత్రక కట్టడాలు వెలకట్టలేని అబ్బురపరిచే కళాఖండాలు బయల్పడినాయని అన్నారు. రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో మ్యూజియం ఏర్పాటు చేసుకున్నామని, సిసి రోడ్డు కంప్లీట్ చేశారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వారసత్వ సంపదలను కాపాడడం, ప్రపంచ వారసత్వ ప్రదేశాలలో సంస్కృతి, సాధికారితతో ప్రపంచ సుందరిమణులతో హెరిటేజ్, ఆధ్యాత్మిక టూర్ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.


# మోడీ,అమిత్ షా లను విమర్శించే స్థాయి అద్దంకి దయాకర్ కి లేదు

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు



**తెలంగాణ ముచ్చట్లు :** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఈడి ఎక్కడ అరెస్ట్ చేస్తుందనే ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా పై పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో సాయిబాబా మాట్లాడుతూ.. అద్దంకి దయాకర్ కు నోటి దూల ఎక్కువ అని గతంలో సొంత పార్టీ నాయకుల పైన ఇదే విధంగా మాట్లాడితే సొంత పార్టీ కార్యకర్తలు దాడికి సిద్ధపడ్డారని అన్నారు. దయాకర్ టీవీ నటుడని ఆయన టీవీల మీద స్టేజీల మీద తప్ప ఎక్కడ కనపడని అలాంటి వ్యక్తి నిరంతరం దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మోడీ అమిత్ షా లను ఒక దేశ ప్రధాని అని గౌరవం లేకుండా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.దయాకర్ చదువుకున్న చదువు ఇదే సంస్కారం నేర్పిందా అని పాకిస్తాన్ ను ప్రేమించేటోనికి భారతదేశాన్ని అభివృద్ధి చేసే మోడీ అంటే కోపమే ఉంటుందని అన్నారు. పిచ్చి మాటలు మానుకొని వచ్చిన పదవితో ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

# నీటి సంపులో పడి బాలుడు మృతి



**తెలంగాణ ముచ్చట్లు :** తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన నక్కల ప్రశాంత్,నాగలక్ష్మిల కుమారుడు ఆదిత్య (06), ఇంటి ముందు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడిపోయాడు. కొద్దిసేపు తర్వాత తల్లి నాగలక్ష్మి గమనించి బాబును నీటి సంపులో గుర్తించి బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. తండ్రి నక్క ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## చెవిటి వెంకన్న యాదవ్ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు




**తెలంగాణ ముచ్చట్లు :** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగాన్ని మార్చడం కోసం కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్ము జోహార్, కోరుకొప్పుల నరేష్ గౌడ్, బొంకూరి రంజిత్,కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్, చిరంజీవి,వెంపటి మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ నర్సయ్య,జిల్లా నాయకులు కొండ వెంకన్న,కలకోట్ల మల్లేష్, మారగాని వెంకటయ్య, దేవరపు రమేష్, చెడే అంబేద్కర్,మంగళపల్లి నాగరాజు, మూరగుండ్ల వీరయ్య,బొంకూరి నాగయ్య, బొంకురి రమేష్,సుమన్, పులుగుజ్జ నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతారంలో దొంగల బీభత్సం

## పుస్తెలతాడు, నల్లపూసలు దొంగిలించిన దొంగలు

**తెలంగాణ ముచ్చట్లు :** – తిరుమలగిరి మున్సిపాలిటీలో పరిధిలోని అనంతారం గ్రామం లో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన ములుగురి సుశీల భర్త చంద్రయ్య తన పుట్టినిల్లు ఉన్న అనంతారం గ్రామానికి ఆటోలో వెళ్లి స్టేజి వద్ద దిగి నడుచుకుంటూ ఒంటరిగా వెళ్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి ఆ మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు, తులంనర నల్ల పూసల గొలుసు లాక్కొని పారిపోయారని, బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఆడబిడ్డలకు ఆసరాగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**తెలంగాణ ముచ్చట్లు :** పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరంలా మారాయని పీఏసీ చైర్మన్ , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్,చందానగర్, భారతి నగర్ డివిజన్ లలోని పలువురికి కల్యాణ లక్ష్మి,/షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 193 మంది లబ్ధిదారులకు రూ. 1,93,22,388 /- ఒక కోటి తొంబై మూడు లక్షల ఇరవై రెండు వేళా మూడు వందల ఎనభై ఎనిమిది ఆర్థిక సహాయాన్ని చెక్కులను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ%పేదింటి ఆడపడుచుల పెండ్లిండ్లకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్నగా మారాడన్నారు. ఆడపిల్లల పెండ్లి కోసం తల్లిదండ్రులు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ , మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (19.04.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 10.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొండాపూర్, ఉదయం10.00 నుండి 12.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బాలాజీ నగర్, మధ్యాహ్నం1500 నుండి 1630 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బుగ్గనగర్, అంబేద్కర్ నగర్. సాయంత్రం 15.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, మరిపెల్లి గూడెం, చందుపట్ల గూడెం. పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (19.04.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం11.00 నుండి 1200 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, పోచారం అగ్రికల్చర్ ఏరియా, సాయంత్రం 15.00 నుండి 16.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్జికే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమరల్డ్ హైట్స్, సూర్య నగర్, సప్తగిరి కాలనీ, రేవతి రైస్ మిల్, నారపల్లి వీకర్ సెక్షన్, ఏరియా నియర్ అంజలి స్కూల్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, అశోక్ లేలాండ్ షోరూం నియర్ బై, తాజా ఫుడ్స్ నియర్ బై. 1600 నుండి 1700 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్న నగర్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, అరుంధతి కాలనీ, హుడా కార్తికేయ, కార్తికేయ నగర్, స్వర్ణ గిరి కాలనీ, వైష్ణవి కాలనీ, చౌదర్ గూడా విలేజ్, మధ్యాహ్నం1630 నుండి 1700 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతలు సింగపూర్ టౌన్ షిప్ బాక్స్ ఏ 2 టు ఏ 23 , ఏ 36 టు ఏ 50, సి 4 టు సి10, పల్లవి మోడల్ స్కూల్, డి 1 ఫేస్2, విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జాతర భక్తులకు అన్నదనం



**తెలంగాణ ముచ్చట్లు :** 1997 పదవ తరగతి విద్యార్థులు అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాలకు భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, కే బ్రహ్మం, నర్సింలు, వీరేశం, సిద్దేశ్వర్, వీణ, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల దౌర్జన్యాన్ని ఖండించిన పాండురంగారెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు :** బిఅర్ఎస్ నాయకులు దాడిచేసిన మాజీ ఉప సర్పంచ్ గోర్రెంకల యాదయ్యను పరామర్శించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్ బాయి నాయకులు ఏకుల మహేందర్ కురుమ, గోపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎగ్గిడి జగదీష్ కురుమ తదితరులు పరామర్శిచిన అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్ బాయి నాయకులు ఏకుల మహేందర్ కురుమ, గోపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎగ్గిడి జగదీష్ కురుమతో కలసి మాట్లాడుతూ గురువారం
మండల సమావేశ మందిరలో కళ్యాల లక్ష్మీ చెక్కుపంపణీ కార్యక్రమంలో బాగంగా శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి లబ్ధిదారులుకు చెక్కులు పంపణీ చేస్తూ ప్రభుత్వం అసత్య ఆరోపణలు చేయడాన్ని సంహించని గూడూరు మాజీ ఎంపిటీసి సభ్యులు, ఉప సర్పంచ్ గొర్రెంకల యాదయ్య సబితా ఇంద్రారెడ్డిని తొమ్మిది సంవత్సరాలు అధికారం లో వుండి అనేక హామీలు నెరవేర్చక పోగా ఆర్థిక విద్వాంసాన్ని చేసి లక్షల రూపాయల అప్పులు చేసి మళ్ళీ ప్రభుత్వాన్ని నిందించడం



తగదు అని అనడముతో సబితా ఇంద్రారెడ్డి అనుచరులు బిఅర్ఎస్ నాయకులు దాడిచేయడం హేమమైన చర్య అని వారు అన్నారు. ఇలాంటి కవ్వింపు చర్యలకు పాలుపడితే దీటుగా సమాదానము చెపుతామని హెచ్చరించారు.. ధన్యవాదములతో..తమ విశ్వసనీయకప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొనాలి



**తెలంగాణ ముచ్చట్లు :** : ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయడానికి నేడు వలిగొండ పట్టణ కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగే మండల సన్నహాక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా... కేఎల్ఆర్

## మాదాపూర్ గ్రామంలో వికలాంగులకు ఉచిత బస్ పాసులు...



**తెలంగాణ ముచ్చట్లు :** రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మాదాపూర్ గ్రామానికీ కే ఎల్ ఆర్ సహకారంతో 20 మంది వికలాంగులకు ఉచిత బస్ పాస్ గుర్తింపు కార్డు ఇవ్వడం జరిగింది. బస్ పాస్ వచ్చింది చేగూరి జంగయ్య, చేగూరి, ఐలయ్య, సన్నిల్ల జంగయ్య, దండు ప్రవళిక, వీరి నలుగురికి చేతికి ఇవ్వడం జరిగింది మిగతా 16 మందికి ఇంటి దగ్గరికి వెళ్లి ఇవ్వడం జరుగుతుంది . కె ఎల్ ఆర్ సహకారంతో ఈ 20 మంది చాలా ఆనందం ఉన్నాం అంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆదిమూలం శ్రీకాంత్ చారి. చేతుల మీదుగా బస్సు పాసులు అందించడం జరిగింది. ఇంద్రమ్మ కమిటీ సభ్యులు అరిగె ప్రవీణ్, వంగపల్లి అనిల్, పార్టీ సభ్యులు పాల్గోనడం జరిగింది.

# కూనూరు గ్రామంలో సహాయం తో 16000 వేయిల రూపాయలు మృతుడు నరసింహ గౌడ్ కుటుంబానికి అర్ధిక సహాయం అందచేసిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్ గారు



**తెలంగాణ ముచ్చట్లు :** కునూర్ గ్రామంలో ప్రమాదవ శాత్తు ఆకాల మరణం చెందిన కీర్తి శేషులు తాళ్లపల్లి నర్సింహ గౌడ్ గారు వారి కుటుంబం రోజు వారి పని చేస్తేనే కుటుంబం పోషణ జరిగింది వారిధి నిరుపేద కుటుంబం అర్దికంగా లేనందూన కీర్తి శేషులు తాళ్లపల్లి నర్సింహ గారి దశదిన కర్మ కార్యక్రమం లో కార్చులకు సహాయం చేయమని బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్య క్షులు పాశం మహేష్ గారి కి సమాచార్ ఇవ్వాగా పెదకుటుంబానికి సహాయం చేయాలని ఉద్దేశ్యంతో కొంధరికి సమాచారం పంపిన వెంటనే కొంత మంది మంచి మనసు ఉన్నటువంటి వారి మానవత్వం తో ముందుకు వచ్చి 16000 రూపాయల అర్దిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరు నా మా తరువాత వారి కుటుంబం తరుపున మీకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం.
ఈరోజు గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్ ,మహేష్ వడి మహేష్ ముల్లె వెంకట్రావు పాశం స్వామి చేతుల మీదుగా వారి కుటుంబం సభ్యులకు అందచేయడం జరిగింది
ఆర్దిక సహాయం చేసిన దాతలు మాటూరు సత్యనారాయణ 5000వడి వెంకటేష్ 1500బుగ్గ సురేష్ కుమార్.1000బుగ్గ శంకర్ 1000నుచ్చువెంకటేష్.1000నుచ్చు చిన్న మల్లేష్ 1000నుచు పోషయ్య. 1000వడిశంకర్. 500పాశంశ్రీధర్500 పాశంనర్సింహులు500వడితిరుపతి500%వీు% కాజా500పసల జోసెప్500%ు% సత్యనారాయణ 500ముల్లె మహేష్ 500బుగ్గ రాజు 500ముల్లె చందర్ రావు 1000

# కాంగ్రెస్ కార్యకర్తల మీదికి బి ఆర్ ఎస్ రౌడీలను దౌర్జన్యానికి పంపుతావా..

## సబితా ఇంద్రారెడ్డి తస్మాస్ జాగ్రత్త...

## కాంగ్రెస్ పార్టీ మండల్ నాయకుడు ఏకుల మహేందర్



**తెలంగాణ ముచ్చట్లు :** రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 18/కందుకూరు మండలం
కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఏకుల మహేందర్ మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి ఖబర్దార్ తస్మాత్ జాగ్రత్త సబితా ఇంద్రా రెడ్డి మీకు కాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్షతో హెూం మంత్రిగా చేశావు, ఎమ్మెల్యేగా ఉండి. ప్రతి శుక్రవారం మహిళలు ఏదో టెంపుల్ కి వెళ్లి అమ్మవారికి పూజ చేసుకుందామనుకుంటారు, కానీ నువ్వు ప్రతి శుక్రవారం రోజు ఈడీ ఆఫీస్ సిబిఐ ఆఫీస్ కోర్ట్ కి జగన్ మోహన్ రెడ్డి తో పాటు ఉండే కేసులో ఆ రోజులు గుర్తున్నాయా సబితా ఇంద్రారెడ్డి, నువ్వు ఏమనుకుంటున్నావు అన్నం పెట్టే కంచాన్ని తంతావా కాంగ్రెస్ పార్టీలో ఉండి గెలిచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కొట్టిస్తావా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలారా ముఖ్య నాయకులారా మీరందరూ గుర్తుపెట్టుకోండి కాంగ్రెస్ దెబ్బ మీరు అబ్బా అనేలా ఉ ంటది గుర్తుంచుకోండి అదే కాంగ్రెస్ కార్యకర్తలని కొట్టించావు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో రౌడీయిజం చేయమని కార్యకర్తలను కాంగ్రెస్ కార్యకర్తల మీదికి దౌర్జన్యానికి పంపుతావా సబితా ఇంద్రారెడ్డి తస్మాస్ జాగ్రత్త బి ఆర్ ఎస్ పార్టీ పాతాళంలోకి తొక్కలనుకుంటే ఒక్క క్షణం కాదు మా కాంగ్రెస్ కార్యకర్తలకి ఏదైనా తప్ప ఉంటే మాట్లాడుకుందాం కూర్చొని మాట్లాడుకుందాం లేదా ఆడంగి వాళ్ళ లేక కొట్లాటకు వస్తా అంటే రండి మీరా మేము చూసుకుందాం మగాడిలా ఉండి ధైర్యంగా మాట్లాడే వాళ్ళు ఉంటే డిబేట్ కి రండి.

# ఎడ్యుకేషన్ హబ్ లో... తొలగిన త్రాగునీటి సమస్య



**తెలంగాణ ముచ్చట్లు :** : గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ లో గత కొన్ని నెలలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గత రెండేళ్లుగా ఎడ్యుకేషన్ హబ్ లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన బాలికల విద్యాసౌదంలో వివిధ కళాశాలలు, వసతి గృహాలు కొనసాగుతుండగా, నీటి సమస్య తీవ్ర రూపం దాల్చగా స్పందించే వారు కరువయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను మూడు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన శుక్రవారం బాలికల ఎడ్యుకేషన్ హబ్ ప్రాంతంలో రెండు బోర్లు వేయించారు. ఈ క్రమంలో బోర్ల నుండి పుష్కలంగా నీరు రావడంతో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహరెడ్డి, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, సుఖేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గుంటూకు శ్రీనివాస్, శివారెడ్డి, జహీర్, అస్గర్, జంగం రమేష్ గౌడ్, నేత నాగరాజు, డప్పు గణేష్, చెప్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా



## ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పిన కమల్ హాసన్..



సౌత్ ఇండస్ట్రీలోని అత్యంత డిమాండ్ ఉన్న నటులలో కమల్ హాసన్ ఒకరు. భారతీయ చిత్రపరిశ్రమలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గురింపు తెచ్చుకున్నారు. 70 ఏళ్ల వయసులోనూ కుర్రహీరోలకు పోటీగా వరుస సినిమాలతో అలరిస్తున్నారు. ప్రస్తుతం థగ్ లైఫ్ చిత్రంలో నటిస్తున్నారు. ఈ మూవీ కొన్ని రోజుల్లో విడుదల కానుంది. ఇటీవలే ఈ సినిమాలోని మొదటి పాట విడుదలైంది. ఈ సినిమా పాటల ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన నటుడు కమల్ హాసన్ సినీ ప్రియులకు క్షమాపణలు చెప్పారు. తాను, దర్శకుడు మణిరత్నం చాలా కాలం క్రితమే కలిసి పనిచేసి ఉండాల్సిందని అన్నారు. ఇది చాలా సంవత్సరాలుగా సినీ ప్రియుల డిమాండ్. కానీ వ్యక్తిగత కారణాల వల్ల మేము కలిసి పనిచేయలేదని అన్నారు."అది మా తప్పు, దానికి నేను క్షమాపణలు కోరుతున్నాను" అని కమల్ హాసన్ అన్నారు. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ నటించిన చిత్రం 'నాయగన్'. ఆ సినిమా ఇప్పటికీ భారతీయ సినిమాలో ఒక కల్ట్ క్లాసిక్. ఆ తర్వాత, ఇద్దరూ మళ్ళీ ఎప్పుడూ కలిసి పనిచేయలేదు. ఈ ఇద్దరి మధ్య విభేదాల కారణంగా కలిసి పనిచేయలేదని రూమర్స్ వినిపించాయి. ఇద్దరు దిగ్గజాలు కలిసి పనిచేయకపోవడం అంటే సినీ ప్రియులకు అన్యాయం అని కమల్ హాసన్ క్షమాపణలు చెప్పారు.

"మేము బైక్ మీద వచ్చి ఎల్డమా రోడ్ లోని బైక్ పార్క్ లో కూర్చుని సినిమా గురించి మాట్లాడుకున్నాము" అంటూ పాత రోజులను గుర్తుచేసుకున్నారు. "కానీ భవిష్యత్తులో అది సాధ్యమవుతుందో లేదో చూడాలి" అని కమల్ హాసన్ అన్నారు. కమల్ హాసన్ ప్రస్తుతం మణిరత్నం దర్శకత్వంలో 'థగ్ లైఫ్' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాలో సిలంబరసన్, త్రిష కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు.

## ఉదయం ఖాళీ కడుపుతో ఇవి తింటే చాలా మంచిదట..



మెంతి గింజల్లో ఉండే గ్లూకోమన్నాన్ అనే రకం ఫైబర్ రక్తంలో చక్కెర శాతం పెరగకుండా నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది కాబట్టి రక్తంలో గ్లూకోజ్ ఆకస్మికంగా పెరగకుండా ఉంటుంది. అలాగే తమలపాకులో ఉండే సహజ యాంటీ డయాబెటిక్ గుణాలు శరీరంలోని ఇన్సులిన్ ప్రభావాన్ని మెరుగుపరచడంలో దోహదపడతాయి. ఈ రెండు కలిపి తీసుకుంటే టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో ఉపశమనం లభిస్తుంది.మెంతులు శరీరంలోని హార్మోన్ల సమతుల్యతను కాపాడడంలో సహాయపడతాయి. ముఖ్యంగా మహిళలలో పీరిడ్స్ సమయంలో వచ్చే అసమానతలు, నొప్పులు వంటి సమస్యలు తగ్గుతాయి. తమలపాకులు గర్భాశయాన్ని శుభ్రంగా ఉంచే గుణాన్ని కలిగి ఉండటంతో పాటు, పీరియడ్స్ సమయంలో వచ్చే మెన్స్ట్రుయల్ క్రాంప్స్‌కి ఉపశమనం కలుగుతుంది. ఇది మహిళల సాధారణ ఆరోగ్య సంరక్షణలో సహాయకారి అవుతుంది.

తమలపాకులో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉండటం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది. మెంతుల్లో ఉండే ఫైబర్, యాంటీ యాసిడిక్ లక్షణాలు గ్యాస్, అజీర్ణం, ఛాతీలో మంట వంటి సమస్యలను తగ్గించడంలో ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల జీర్ణతంత్రం మెరుగవుతుంది.మెంతులు సహజంగా రోగ నిరోధక గుణాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరాన్ని బలంగా ఉంచి వ్యాధులను దూరంగా నిలిపే సామర్థ్యాన్ని పెంచుతాయి. తమలపాకులు రక్తప్రసరణను మెరుగుపరిచే లక్షణాలను కలిగి ఉడటంతో శరీరంలోని ప్రతి ఒక్క భాగానికి ఆక్సిజన్ సరఫరా బాగా జరుగుతుంది. దీని వల్ల శరీరం చురుకుగా మారుతుంది. కీళ్ల నొప్పులు, వాపు వంటి సమస్యలపై కూడా ఇది మంచి ప్రభావం చూపుతుంది.

తమలపాకులు క్రిమినాశక లక్షణాలను కలిగి ఉండటం వల్ల నోటిలో ఉండే హానికర బ్యాక్టీరియాను తొలగించడంలో సహకరిస్తాయి. ఇది నోటి వాసన, పూత, మౌత్ అల్సర్ వంటి సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది. మెంతులు కూడా నోటి లోపల వాపును తగ్గించడంలో సహాయపడతాయి.

ఈ రెండు పదార్థాల ప్రయోజనాలను పొందాలంటే ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో ఒక తమలపాకు తీసుకుని రాత్రంతా నానబెట్టిన ఒక టీ స్పూన్ మెంతులను కలిపి బాగా నమిలి మింగాలి. అనంతరం గోరువెచ్చని నీటిని తాగితే శరీరానికి మరింత మేలు జరుగుతుంది. ఈ విధంగా తమలపాకులు, మెంతులను కలిపి తీసుకోవడం ద్వారా అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

## తగ్గేదేలే.. మళ్లీ పెరిగిన పసిడి ధరలు

పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష మార్కుకు చేరువైంది.. అంతర్జాతీయంగా ఏర్పడిన ఆర్థిక ఉద్రిక్తతలతో బంగారం రేటు చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు, ఇంకా అంతర్జాతీయంగా నెలకొన్న పలు పరిణామాల నేపథ్యంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 98వేలకు చేరుకుంది. తాజాగా బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. 18 ఏప్రిల్ 2025 శుక్రవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.89,210, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.97,320 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. కాగా.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఇంకా ప్రతిరోజూ ధరల్లో మార్పులు జరుగుతుంటాయి..హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,360, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది.



ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల రేటు రూ.97,320 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.

వెండి ధరలు..హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,09,900విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,09,900ఢిల్లీలో వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది.ముంబైలో రూ.99,900గా ఉంది.బెంగళూరులో రూ.99,900 చెన్నైలో రూ.1,09,900 లుగా ఉంది.

## హైవోల్టేజ్ మ్యాచ్ ను అడ్డుకున్న వరుణ్ బ్రో!

ఐపీఎల్ 2025 సీజన్‌లో బెంగళూరులోని ప్రసిద్ధ చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ) జం% పంజాబ్ కింగ్స్ (%ూదీఖా%) మ్యాచ్ వర్షం కారణంగా ఆలస్యం కావడం అభిమానుల్లో తీవ్ర నిరాశను కలిగించింది. అయితే, ఇది ఒక కీలకమైన పోరాటం కావడంతో మ్యాచ్ జరుగుతుందా లేదా అన్న ఉత్కంఠ మరింతగా పెరిగింది. చిన్నస్వామి స్టేడియం గురించి తాజా సమాచారం ప్రకారం, ఈ సాయంత్రం బెంగళూరులో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం ఉంది చేసిన. అయితే, రాత్రి సమయం క్రమంగా ముందుకు సాగే సూచనలు కనిపిస్తున్నాయి.ఈ మ్యాచ్‌కి సంబంధించి టాస్ వేయడానికి ఫైనల్ ఆఫ్ సమయం భారత కాలమానం ప్రకారం రాత్రి 10:41గా నిర్ణయించబడింది. పూర్తి స్థాయిలో 20 ఓవర్ల మ్యాచ్ కోసం ఆట ప్రారంభానికి తుది గడువు రాత్రి 10:56 %×ూ%గా ఉంది. కనీసం ఐదు ఓవర్ల మ్యాచ్ అయినా నిర్వహించాలంటే ఈ గడువు లోపలే ఆట ప్రారంభించాల్సి ఉంటుంది. అయితే, చిన్నస్వామి స్టేడియం భారతదేశంలోనే అత్యుత్తమ డ్రైనేజీ వ్యవస్థలు కలిగిన మైదానాలలో ఒకటిగా పేరొందినందున, వర్షం ఆగిన వెంటనే ఆట పునఃప్రారంభం అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.మ్యాచ్ ప్రాముఖ్యతను తీసుకుంటే, %=జదీ-ూదీఖా% రెండూ ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు ఆడి నాలుగు విజయాలు సాధించాయి. అయితే, %=జదీ% మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా పట్టికలో ముందుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టు పట్టికలో అగ్రస్థానానికి చేరే అవకాశం పొందుతుంది. ఇరు జట్లు పూర్తి సన్నద్ధతతో బరిలోకి దిగాలని చూస్తున్నాయి. వర్షం ఆటకు అంతరాయం కలిగించినా, అభిమానులు ఇంకా ఆశతో ఉన్నారు. వర్షం ఆగి, మైదానం సిద్ధమవడం ద్వారా ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ను తిలకించే అవకాశం దక్కుతుందన్న నమ్మకం మిగిలే ఉంది.



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్క్వాడ్: ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లి, రజత్ పాటిదార్(సి), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ(%ష%), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ, యష్ దయాల్, దేవదత్ పడిక్కల్, రసిఖ్ సింగ్ భండ్ సలాం, జకోబ్ భండ్ సలాం, జకోబ్ భండ్ సలాం, జకోబ్ భండ్ సలాం సింగ్, స్వస్తిక్ చికారా, మోహిత్ రాథీ, నువాన్ తుషార, రొమారియో షెపర్డ్, లుంగి ఎన్గిడి. పంజాబ్ కింగ్స్ స్క్వాడ్: ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్(%ష%), శ్రేయాస్ అయ్యర్(%ఎ%), నేహాల్ వధేరా, జోష్ ఇంగ్లిస్, శశాంక్ సింగ్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కో జాన్సెన్, జేవియర్ బార్ట్‌లెట్, అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, విజయ్‌కుమార్ వ్యాషాక్, సూర్యన్ష్ బి థుర్బే, హర్‌వేన్ షెడ్గే, యప్రీత్ షెడ్జ్ పైలా అవినాష్, ముషీర్ ఖాన్, హర్ప్నార్ సింగ్, కుల్దీప్ సేన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, ఆరోన్ హార్డీ, విష్ణు వినోద్, మార్కస్ స్టోయినిస్.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in